# ఆత్మోపనిషత్తు

– డా. రామనాథపరిమి

**ఉపోద్ఘాతము :**

అథర్వణవేదాంతర్గతమై, స్వాతిరిక్తేయత్తను ప్రకటిస్తూ స్వమాత్రంలో ఆత్మోపనిషత్తు పర్యవసిస్తున్నది. క్రింది శ్లోకంతో ఉపనిషత్తు ప్రారంభం.

**"యత్రానాత్మప్రాపంచోఽయమపహ్నవపదం గతః।**
**ప్రతియోగి వినిర్ముక్తః పరమాత్మాఽవశిష్యతే॥"**

ఇది ఉపనిషత్కవిత్వం. ప్రతిజీవుడూ ఆవరణ అనే దృష్టిదోషపీడితుడై ఉన్నాడు. అందువల్లనే అనాత్మప్రపంచం ఆత్మను మరుగునపరచి, పైకివచ్చి ఒక పెద్ద పిశాచం వలే భాసిస్తోంది. ఈ మరుగుపరచడాన్నే ఉపనిషత్తు అపహ్నవపదం అంటున్నది. అనాత్మప్రపంచం కప్పి ఉంచినపుడు దానిని వెలికితీయడానికి మార్గం ఆవరణదృష్టిని ఆత్మజ్ఞానంద్వారా తొలగించుకోవడమే. అపుడు కేవలపరమాత్మ అవశేషిస్తుంది.

ఆత్మ అనే శబ్దం చాలా చోటులలో అనేకవిధాలుగా ఉపయుక్తమై, తన అసలు అర్థాన్ని పోగొట్టేటువంటి ఒక గజిబిజిని పెక్కుమందిలో కలిగించడం మనం గమనించవచ్చు. దానిని పటాపంచలు చేస్తూ ఆంగిరసమహర్షి పరమపురుషుడు ఏఏ విధాలుగా ఆత్మరూపాలను దాల్చుతున్నాడో వర్ణిస్తున్నారు. ఇవి మూడు రూపాలట. ఒకటి బాహ్యాత్మ, రెండు అంతరాత్మ, మూడు పరమాత్మ. జనించడం, వర్ధిల్లడం, మరణించడం అనే ధర్మాలు కలిగి ఉన్నటువంటి పురుషాకార విభాగం బాహ్యాత్మ. ఇది భౌతికసంబంధమైంది. తోలు, చర్మము, మాంసము, రోమాలు, వ్రేళ్లు, వీపు ఇత్యాది దృశ్యమానాంగాలు కలిగినది.

అంతరాత్మ పంచభూతమయము. **"పృథివ్యప్తేజోవాయురాకాశ"** తత్త్వాలనూ, **ఇచ్ఛా–ద్వేష–సుఖ–దుఃఖ–కామ–మోహ** ఇత్యాది మనోవికార వికల్పాలనూ, **స్మృతి–లింగ–శ్రవణ** ఇత్యాది లక్షణాలనూ కలిగి ఉండేది అంతరాత్మ. వాసనానుభవాలనూ రసానుభూతులనూ పొందేదీ, ఇంద్రియాలను నియమించేదీ, కర్మలకు కర్తృత్వాన్ని వహించేదీ, విజ్ఞానాన్ని ఆకళింపు చేసుకునేదీ ఈ అంతరాత్మ.

ఉపాసనీయమైనది పరమాత్మ మాత్రమే. ఇది ఇంద్రియాలకు విషయమయ్యే వస్తువువంటిది కాదు. మనస్సుకు అనుభవమయ్యే విషయము వంటిది కాదు. ఇది హెచ్చుతగ్గులు లేనిది. **ప్రాణాయామ–ప్రత్యాహార–ధారణా–ధ్యాన–సమాధి** అనే యోగమార్గ సోపానాలద్వారానూ అనుమానప్రమాణం ద్వారానూ చింతన చేయబడేది. ఇక్కడ యమ–నియమ–ఆసనాలను ఉపనిషత్తు చెప్పలేదు. అవి తరువాతి సోపానాలను అందుకోవడానికి దోహదం చేస్తాయేగానీ స్వతహాగా వాటికి పరమాత్మతత్త్వాన్ని ప్రవ్వితీసే శక్తి లేదు.

వటబీజంలోని రహస్యాంకురశక్తి వంటిది. ధాన్యపుగింజయొక్క కొసలో వెయ్యోవంతువలే సూక్ష్మాతిసూక్ష్మము. సమస్త సంకల్ప–వికల్పాలకు మునుముందుగా ఏర్పడ్డది. అటువంటి ఆ పరమాత్మ ఎక్కడికో ప్రయాణం చేసి పొందవలసింది కాదు. ఇక్కడే ఎదురుగా మన సన్నిధిలోనే అంతటా ఉన్నది. దానికి జననమరణాలు లేవు. అది శుష్కింపదు, క్లిన్నమవదు, దహింపబడదు, వణకదు, భిన్నమవదు. నిర్గుణ–సాక్షీభూత–శుద్ధ–నిరవయవమైనది. అది నిర్మమము, నిరంజనము, నిర్వికారము, శబ్ద–స్పర్శాది వర్జితము, నిర్వికల్పము, నిరాకాంక్షము, సర్వవ్యాపి.

అది నిష్క్రియము, అచిన్త్యము. అంతేకాదు అది అశుద్ధాన్ని శుద్ధీకరించేది, అపూతాన్ని పూతం చేసేది. గీత, లలితాసహస్రనామము ఇత్యాది వాఙ్మయం నిండా ఈ మాటలే ప్రతిధ్వనిస్తున్నాయి.  అన్ని గ్రంథాలలోనూ వర్ణించే వస్తువు ఒకటే. ఉపయుక్త వర్ణమే వేరు.

ఆంగీరసుడు ఇంకా ఇలా చెబుతున్నాడు. శుద్ధము, శివమే ఆత్మసంజ్ఞ. అది ఏకము, అద్వయము. ఎల్లప్పుడూ బ్రహ్మరూపంచేత ప్రతిభాసిస్తూ ఉంటుంది. జగద్రూపంగా కూడా భాసించేది బ్రహ్మమే. విద్యగానూ, అవిద్యగానూ, భావంగానూ, అభావంగానూ, గురువుగానూ, శిష్యుడిగానూ, భాసించేది బ్రహ్మమే. తత్త్వదర్శనంచేత మాత్రమే బ్రహ్మము తెలుసుకొనబడుతున్నది.

ఇక్కడ జీవుడి సమస్య విపులీకరింపబడుతోంది. ఈ జగత్తు సత్యమని భాసిస్తోంది జీవుడికి. ఈ జగత్తు లేదు ఉన్నది పరమాత్మ అన్నది ఉపనిషత్ప్రతిపాదన. లేనిజగత్తు ఉన్నట్లుగా భాసించడమే సంసారం. కుండలో ఉన్నదంతా మట్టి. మట్టి మాత్రమే ఉన్నది. కుండ లోపల, బయట, కపాలాలలోనూ, ఒంపులలోనూ, మూతిదగ్గరా సర్వత్రా ఉన్నది మట్టే. మట్టి లేని చోటు కుండలో లేదు. కానీ జీవుడి చూపు కుండను చూస్తుంది కానీ మట్టిని చూడదు. ఉన్నది మట్టైతే ఇది కుండ అనీ, ఇది ముంత అనీ ఇది బాన అనీ చూస్తున్నాడు జీవుడు. ఇది అజ్ఞానం కాక మరేమిటి? అలవరచుకోవలసిన చూపు మట్టిచూపు, కుండచూపు కాదు. ఆ చూపు ఒకసారి వివేచనద్వారా ప్రమాణాల ద్వారా కలిగాక, ఇక నిత్యసిద్ధమైన ఆత్మసాక్షాత్కారం జరుగుతుంది. దానికి ఏ నియమాలూ, దేశాలూ, కాలాలూ ఇటువంటివేమీ అక్కరలేదు. ఏవిధంగా అయితే దేవదత్తుడనే వాడికి "నేను దేవదత్తుడను" అన్న జ్ఞానం స్వతహాగానే ఉంటుందో, ఎవరో వచ్చి "నీవు దేవదత్తుడివయ్యా" అని చెప్పవలసిన అవసరం లేదో అలాగే బ్రహ్మవేత్తకు "అహం బ్రహ్మాస్మి" అన్న జ్ఞానం స్వతహాగా కలుగుతుంది. వేరొకరు వచ్చి "నీవు బ్రహ్మానివిరా" అని చెప్పనవసరం లేదు.

**"అనాత్మకమసత్ తుచ్ఛమ్"** అంటున్నది ఉపనిషత్తు. అనాత్మజగత్తు తుచ్ఛమైనది. ఏ ఆత్మయొక్క ప్రదర్శనమైన ప్రపంచాన్నంతా ఏ ఆత్మ అయితే తెలుసుకుంటూన్నదో, వేదపురాణశాస్త్రాదులన్నీ దేనివల్ల అర్థవంతములుగా అవుతున్నాయో, ఆ ప్రకాశం ఆత్మ. ఒక పిల్లవాడేవిధంగా అయితే ఆకలిని మరచి,

వస్తువులతో ఆడుకుంటూ ఉంటాడో, అలానే ఆత్మప్రకాశంలో నిండా మునిగిన విద్వాంసుడు నిర్మమతో నిరంతరం రమిస్తూ ఉంటాడు. సూర్యునికి ఉదయాస్తమయాలున్నవన్నది కేవలం మన దృష్టి. నిరంతర ధగద్ధ గాయమానుడై వెలుగుతున్న సూర్యుడికి అస్తమయం లేదు నిజానికి. ఆ విధంగానే బ్రహ్మవేత్త నిరంతర ప్రకాశమానుడు.

బ్రహ్మాన్ని తెలుసుకున్నవాడికి బంధమనేది లేదు. కలగడం కూడా లేదు. ఏదో ఒక పాము కుబుసం విడిచినట్లుగా, జ్ఞాని దేహభావాన్ని విడిచి, ఆత్మతత్త్వంలో నిరతప్రతిష్ఠితుడై ఉంటాడు. పాలను తెచ్చి పాలలో పోస్తే మిగిలేది పాలే. అలాగే నూనెను నూనతో కలిపినా వచ్చేది నూనే. అదే విధంగా విద్వాంసుడు జీవాత్మనూ, పరమాత్మనూ కలిపి ఏకం చేసి పట్టుకుని ఒక అఖండజ్ఞానానందంలో తేలియాడుతున్నాడు. ఆత్మజ్ఞానంతో అవిద్యావిషయసమూహాలను దహించివేసినవాడికి ఐహికమూ, ఆముష్మికమూ అన్న భేదం లేదు. అతనికి ఊర్ధ్వలోకాలకు ప్రత్యేకంగా గమించడమూ, మరణించి పునర్జన్మించడమూ వంటివి ఉండబోవు. అతనికి వర్తమానం కూడా జన్మ లేనిదే అవుతోంది.

ఆకాశం లాగా నిష్కళమూ, నిష్క్రియమూ, శాంతమూ, నిరవద్యమూ, నిరంజనమూ అయిన అద్వితీయపరతత్త్వంలో కల్పన అనే దానికి చోటున్నదా? **“వ్యోమవత్ వ్యాప్తదేహాయ దక్షిణామూర్తయే నమః”**

స్వస్తి

# ఆత్మోపనిషత్

శ్లో. యత్ర నాత్మప్రపంచోఽయమపహ్నవపదం గతః ।
ప్రతియోగివినిర్ముక్తః పరమాత్మావశిష్యతే ॥

ఓం భద్రం కర్ణేభిః శ్రుణుయామ దేవాః భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః ।
స్థిరైరంగైస్తుష్టువాసస్తనూభిః వ్యశేమ దేవహితం యదాయుః ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**అథ ఆత్మోపనిషత్ ప్రారంభః**

**ఓం అథాంగిరాస్త్రివిధః పురుషస్తద్యధా బాహ్యాత్మాంతరాత్మా పరమాత్మా చేతి**

త్వక్చర్మమాంసరోమాంగుష్ఠాంగుల్యః పృష్ఠవంశనఖగుల్ఫోదరనాభి మేఢ్ర కట్యూరుకపోలశ్రోత్రభ్రూ లలాటబాహుపార్శ్వశిరోఽధమనికాఽక్షీణి భవంతి జాయతే మ్రియత ఇత్యేష బాహ్యాత్మా ।

**అథాంతరాత్మానామ**

పృథివ్యాపస్తేజోవాయురాకాశమిచ్ఛాద్వేషసుఖదుఃఖకామమోహవికల్పానాదిభిః స్మృతిలింగోదాత్తానుదాత్తహ్రస్వదీర్ఘప్లుతస్ఖలితగర్జితస్ఫుటితముదితనృత్తగీతవాదిత్రప్రల యవిజృంభితాదిభిః శ్రోతా ఘ్రాతా రసయితా మంతా బోధా కర్తా విజ్ఞానాత్మా పురుషః పురాణన్యాయ మీమాంసాధర్మశాస్త్రాణీతి శ్రవణఘ్రాణాకర్షణకర్మవిశేషణం కరోత్యేషోఽన్తరాత్మా ।

**అథ పరమాత్మా నామ యథాక్షర ఉపాసనీయః**

స చ ప్రాణాయామప్రత్యాహారధారణధ్యానసమాధియోగానుమానాద్యాత్మ చింతకం వటకణికా వా శ్యామాక తండులో వా వాలాగ్రశతసహస్రవికల్పనాభిః స

లభ్యతే నోపలభ్యతే న జాయతే న మ్రియతే న శుష్యతి న క్లిద్యతే న దహ్యతే న కంపతే న భిద్యతే న చ్ఛిద్యతే నిర్గుణః సాక్షిభూతః శుద్ధో నిరవయవాత్మా కేవలః సూక్ష్మో నిష్కలో నిరంజనో నిర్వికారః శబ్దస్పర్శరూపరసగంధవర్జితో నిర్వికల్పో నిరాకాంక్షః సర్వవ్యాపీ సోఽచింత్యో నిర్వర్ణ్యశ్చ పునాత్యశుద్ధాన్యపూతాని। నిష్క్రియస్తస్య సంసారో నాస్తి। ఆత్మసంజ్ఞః శివః శుద్ధ ఏక ఏవాద్వయః సదా। బ్రహ్మరూపతయా బ్రహ్మ కేవలం ప్రతిభాసతే ॥ ॥ 1 ॥

జగద్రూపతయాప్యేతద్బ్రహ్మైవ ప్రతిభాసతే ।
విద్యావిద్యాదిభేదేన భావాభావాదిభేదతః ॥ ॥ 2 ॥

గురుశిష్యాదిభేదేన బ్రహ్మైవ ప్రతిభాసతే ।
బ్రహ్మైవ కేవలం శుద్ధం విద్యతే తత్త్వదర్శనే ॥ ॥ 3 ॥

న చ విద్యా న చావిద్యా న జగచ్చ న చాపరం ।
సత్యత్వేన జగద్భానం సంసారస్య ప్రవర్తకం ॥ ॥ 4 ॥

అసత్యత్వేన భానం తు సంసారస్య నివర్తకం ।
ఘటోఽయమితి విజ్ఞాతుం నియమః కోన్వపేక్షతే ॥ ॥ 5 ॥

వినా ప్రమాణసుష్ఠుత్వం యస్మిన్సతి పదార్థధీః ।
అయమాత్మా నిత్యసిద్ధః ప్రమాణే సతి భాసతే ॥ ॥ 6 ॥

న దేశం నాపి కాలం వా న శుద్ధిం వాప్యపేక్షతే ।
దేవదత్తోఽహమిత్యేతద్విజ్ఞానం నిరపేక్షకం ॥ ॥ 7 ॥

తద్వద్బ్రహ్మవిదోఽప్యస్యబ్రహ్మాహమితి వేదనం ।
భానునేవ జగత్సర్వం భాస్యతే యస్య తేజసా ॥ ॥ 8 ॥

అనాత్మకమసత్తుచ్ఛం కిం ను తస్యావభాసకం ।
వేదశాస్త్రపురాణాని భూతాని సకలాన్యపి ॥ ॥ 9 ॥

యేనార్థవంతి తం కిం ను విజ్ఞాతారం ప్రకాశయేత్ ।
క్షుధాం దేహవ్యథాం త్యక్త్వా బాలః క్రీడతి వస్తుని ॥ ॥ 10 ॥

తథైవ విద్వాన్రమతే నిర్మమో నిరహం సుఖీ ।
కామాన్నిష్కామరూపీ సంచరత్యేకచరో మునిః ॥ ॥ 11 ॥

స్వాత్మనైవ సదా తుష్టః స్వయం సర్వాత్మనా స్థితః ।
నిర్ధనోఽపి సదా తుష్టోఽప్యసహాయో మహాబలః ॥ ॥ 12 ॥

నిత్యతృప్తోఽప్యభుంజానోఽప్యసమః సమదర్శనః ।
కుర్వన్నపి న కుర్వాణశ్చాభోక్తా ఫలభోగ్యపి ॥ ॥ 13 ॥

శరీర్యప్యశరీర్యేష పరిచ్ఛిన్నోఽపి సర్వగః ।
అశరీరం సదా సంతమిదం బ్రహ్మవిదం క్వచిత్ ॥ ॥ 14 ॥

ప్రియాప్రియే న స్పృశతస్తథైవ చ శుభా శుభే ।
తమసా గ్రస్తవద్భానాదగ్రస్తోఽపి రవిర్జనైః ॥ ॥ 15 ॥

గ్రస్త ఇత్యుచ్యతే భ్రాంత్యా హ్యజ్ఞాత్వా వస్తులక్షణం ।
తద్వద్దేహాదిబంధేభ్యో విముక్తం బ్రహ్మవిత్తమం ॥ ॥ 16 ॥

పశ్యంతి దేహివన్మూఢాః శరీరాభాసదర్శనాత్ ।
అహినిర్ల్వయనీవాయం ముక్తదేహస్తు తిష్ఠతి ॥ ॥ 17 ॥

ఇతస్తతశ్చాల్యమానో యత్కించిత్ప్రాణవాయునా ।
స్రోతసా నీయతే దారు యథా నిమ్నోన్నతస్థలం ॥ ॥ 18 ॥

దైవేన నీయతే దేహో యథా కాలోపభుక్తిషు ।
లక్ష్యాలక్ష్యగతిం త్యక్త్వా యస్తిష్ఠేత్కేవలాత్మనా ॥ ॥ 19 ॥

శివ ఏవ స్వయం సాక్షాదయం బ్రహ్మవిదుత్తమః ।
జీవన్నేవ సదా ముక్తః కృతార్థో బ్రహ్మవిత్తమః ॥ ॥ 20 ॥

ఉపాధినాశాద్బ్రహ్మైవ సద్బ్రహ్మాప్యేతి నిర్ద్వయం ।
శైలూషో వేషసద్భావాభావయోశ్చ యథా పుమాన్ ॥ ॥ 21 ॥

తథైవ బ్రహ్మవిచ్ఛ్రేష్ఠః సదా బ్రహ్మైవ నాపరః ।
ఘటే నష్టే యథా వ్యోమ వ్యోమైవ భవతి స్వయం ॥ ॥ 22 ॥

తథైవోపాధివిలయే బ్రహ్మైవ బ్రహ్మవిత్స్వయం ।
క్షీరం క్షీరే యథా క్షిప్తం తైలం తైలే జలం జలే ॥ ॥ 23 ॥

సంయుక్తమేకతాం యాతి తథాఽఽత్మన్యాత్మవిన్మునిః ।
ఏవం విదేహకైవల్యం సన్మాత్రత్వమఖండితం ॥ ॥ 24 ॥

బ్రహ్మభావం ప్రపద్యైష యతిర్నావర్తతే పునః ।
సదాత్మకత్వవిజ్ఞానదగ్ధా విద్యాదివర్ష్మణః ॥ ॥ 25 ॥

అముష్య బ్రహ్మభూతత్వాద్బ్రహ్మణః కుత ఉద్భవః ।
మాయాక్లృప్తౌ బంధమోక్షౌ న స్తః స్వాత్మని వస్తుతః ॥ ॥ 26 ॥

యథా రజ్జౌ నిష్క్రియాయాం సర్పాభాసవినిర్గమౌ ।
అవృతేః సదసత్త్వాభ్యాం వక్తవ్యే బంధమోక్షణే ॥ ॥ 27 ॥

నావృత్తిర్బ్రహ్మణః క్వాచిదన్యాభావాదనావృతం ।
అస్తీతి ప్రత్యయో యశ్చ యశ్చ నాస్తీతి వస్తుని ॥ ॥ 28 ॥

బుద్ధేరేవ గుణావేతౌ న తు నిత్యస్య వస్తునః ।
అతస్తౌ మాయయా క్లృప్తౌ బంధమోక్షౌ న చాత్మని ॥ ॥ 29 ॥

నిష్కలే నిష్క్రియే శాంతే నిరవద్యే నిరంజనే ।
అద్వితీయే పరే తత్త్వే వ్యోమవత్కల్పనా కుతః ॥ ॥ 30 ॥

న నిరోధో న చోత్పత్తిర్న బద్ధో న చ సాధకః ।
న ముముక్షుర్న వై ముక్త ఇత్యేషా పరమార్థతా ॥ ॥ 31 ॥

**ఇత్యుపనిషత్**

ఓం భద్రం కర్ణేభిః శ్రుణుయామ దేవాః భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః ।
స్థిరైరంగైస్తుష్టువాసస్తనూభిః వ్యశేమ దేవహితం యదాయుః ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇతి ఆత్మోపనిషత్సమాప్తః**